(క్రిందటి సంచికనుంచి కొనసాగింపు)

# *1962*

*జనవరి*

2.జీతం 632/

14. హింద్ విలే లో ఆల్ఫ్రెడ్ హిచ్ కాక్ సినిమా 'థ్రిల్లర్' ,ఉదయం 10 గంటల ఆటకు. ఆత్మహత్య చేసుకొని చనిపోయిన స్త్రీ కథ. నిష్ఫలమైన ఇతివృత్తం.

20.సుబ్బులుతో గై పాషా మాజిక్ షో కి . 5/రూ టిక్కెట్ ఒక్కొక్కరికి . -1)బల్ల మీద స్త్రీని రెండు ముక్కలుగా నరకటం . 2)... 3)పాషా రంగస్థలం పై అదృశ్యమై నిమిషం కన్నా తక్కువ వ్యవధిలో ప్రేక్షకులలో కనబడటం.

22. మర్డర్ సినిమా చూసాను. 7-45 కు ఆర్&ఎం

*ఫిబ్రవరి*

1. కొలిన్ విల్సన్ 'మర్డర్ ఎంసైక్లోపీడియా కొన్నాను.
2. మర్డర్ ఎంసైక్లోపీడియా చదివాను. కథ రెండు పేజీలు రాసాను.

7. మర్డర్ చదివాను.వరదలో మోసగించబడిన అమ్మాయి గురించి కథ రాసాను.

11. ఉదయమంతా పెయింటింగ్ వెయ్యటమే.

13. కార్డెన్ హాల్ రాసిన సాటర్ డే బుక్ ,సోమర్సెట్ తెచ్చాను.

14. సాయంత్రం ఒక నాటకం రాయాలన్న ఆలోచన వచ్చింది.

15. జాతీయ సమైక్యత ఇతివృత్తంగా రాయాలని ...

17. 9.30 కి వెస్ట్ లాండ్ కు వెళ్లి డేస్ అఫ్ థ్రిల్స్ అండ్ లాఫ్టర్ చూసాను. నాకు అత్యంత ఇష్టమైన పాత మౌటీ బక్స్ ,చాప్లిన్,హాన్ డైన్ ,పెల్వ సైట్,లారెల్ &హార్డీ , బోవిస్కలాఫ్ డగ్లర్ ఫెయిర్ బాంక్స్ - ఉన్నారు. నిశ్శబ్ద సినిమాకు కొలమానం.

18. నాలుగు రోజులుగా ఆలోచిస్తున్న ఇతివృత్తాన్ని నాటకంగా రాయటం మొదలు పెట్టాను. 20 పేజీలు రాసాను. సంతృప్తి కరంగా లేదు. కొత్త ఆలోచనలు వచ్చి పాతవాటిని కొట్టేస్తున్నాయి. కొన్ని దృశ్యాలు తిరిగి రాయాలి. 5 గంటలకు సుబ్బులుతో 'సెరెన్స్ ఫె ట్' (SERENSFET) ఆఫ్రికా సినిమా చూడటానికి ఎంపైర్ టాకీస్ కు. తండ్రీ కొడుకులకు సంబంధించిన విషాద గాథ.

19. నాటకం పది పేజీలు రాసాను.

20. నాటకం 3 పేజీలు.

22. సెలవు పెట్టి నాటకం ... 5 పేజీలు రాసాను.

23. రాత్రి మేలుకొని నాటకం 15 పేజీలు రాసాను.

24. నాటకం 5 పేజీలు. పీపుల్స్ బుక్ హౌస్ కి వెళ్లి పెంగ్విన్ -లెవీ రచన కామన్ పర్స్యూట్ 6/ రూ . కొన్నాను. 7 గంటలకు ఇంటికి. రాత్రి 12.15వరకు నాటకం రాస్తూ ...

25. మధ్యాహ్నం 12 కు నాటకం స్క్రిప్ట్ పూర్తయింది. 150 పేజీలు.

26. ఈ రోజు ఉదయం 8 గంటలకు విజయవాడలో ఎ. కాళేశ్వర రావు గుండెపోటుతో మరణించారు. ఒకే నిద్ర-ఎన్నోకలలు నాటక ప్రతి సుబ్బులు చదివింది. రిజిస్టర్ బుక్ పోస్టులో మినిస్టిరీకి పంపింది.

*మార్చ్*

5. పార డైజ్ ఫెబర్ పుస్తకం కొన్నాను. 24/రూ.

8. గో నేకేడ్ ఇన్ ది వరల్డ్ సినిమా చూసాను.

20. 6 గంటలకు బ్రిటిష్ కౌన్సిల్ కు వెళ్లి ప్రీస్ట్లీ వ్యాసాలు రెండు సంపుటాలు తెచ్చాను.

22. త్రివేణి కి ఒక కథ ఇంగ్లీష్ లోకి అనువాదం చేసి ఇయ్యాలని అనుకుంటున్నాను. బీ కథ అందిందని దాశరథి,మరొక కథ అందిందని శంభుప్రసాద్ తెలిపారు.

25. అనువాదం 4,5 పేజీలు చేసాను.

27. 'గ్లాస్ మాన్షన్' అనువాద కథ రెండు వాయిదాల మీద రాసాను. ప్రీస్ట్లీ రాసిన 'థాట్స్ ఇన్ ది వైల్డర్ నెస్' చదివాను.

28. మధ్యాహ్నం 3. 30 కి గ్లాస్ మాన్షన్ పూర్తయింది.

29. గ్లాస్ మాన్షన్ సరిచేసాను.

*ఏప్రిల్*

1. సండే టైమ్స్ ,హిందుస్థాన్ స్టాండర్డ్ చూసాను. ఆంధ్ర వాగ్గేయకారుల చరిత్రకు 1961 సంవత్సరపు సాహిత్య అకాడెమి అవార్డు వచ్చింది. 5000/రూ. –ఫోటోలు ,వార్తలు ..
2. రజనీని అభినందిస్తూ రాసాను.
3. కలకత్తా నుండి చక్రవర్తి అరకులోయ కథను ఎడిట్ చేసి స్ట్రామ్ ఇన్ ది వాలీ అని పేరు పెట్టానని రాసాడు.

6. ఉగాది. ప్రీస్ట్లీ నాటకం చదివాను.

10. ఆంధ్రపత్రిక ఉగాది సంచిక వచ్చింది. 'తడి మంటకు పొడినీళ్ళు' కథ అచ్చువేశారు.

13. ఓ. కనోర్ కొత్త బొమ్మ ప్రారంభించాను. 11. 30 వరకు.

14. ఓ కనోర్ బొమ్మ పూర్తి చేసాను. ఐరిష్ ట్రైల్స్ కొన్నాను. 12 వరకు చదువుతూ ...

15. ఐరిష్ ట్రైల్స్ చదివాను.

16. బాపుకు సుబ్బులు నవల అదృష్ట చక్రం రిజిస్టర్ పార్సిల్ లో పంపాను. 2. 80.

19. రెండు నాటకాల రాతప్రతులు బాపు నుండి తిరిగి వచ్చాయి.

20. ఆంజనేయులు కుటుంబంతో కలిసి ఉదయం 10. 30 కి పంచగురి చేరాం. కె. సుబ్బారావు ను కలిశాం. టీ తీసుకున్నాక 3గంటలకు 12 మైళ్ళ దూరం లో ఉన్న మిహిబక్బర్ బయలుదేరాం. ఎలిఫెంటెవ్ పాయింట్ చూసాం. స్కెచ్ గీసాను. ఎన్నా సరస్సును చూడటానికి వెళ్ళాం. 2 రూ పెట్టి బోటులో తిరిగాం. పిల్లల పార్క్ కు వచ్చాం. రెండు పెన్సిల్ స్కెచ్ లు వేసి 7. 30 కి వెనక్కి వచ్చాం.

21. డాక్టర్ తో కలిసి బేర్ ఏ ఎల్ ఆర్ శానిటోరియం చూసాను. టిబి గురించి –లంగ్స్ ఎక్సరే తీసుకొన్నాను. 3 గంటలకు ఎం. వార్ కు వెళ్లి ఆర్థర్ పాయింట్ చూసాం. 3 స్కెచ్ లు వేసాను. కాటే పాయింటును మరికొన్న పాయింట్లను చూసాను. ఎం. వార్ లో తేనే ప్రధాన ఉత్పత్తి. చేతికఱ్ఱలు తయారు చేస్తారు. ఒక చేతి కర్ర కొన్నాను.

22. మూడు స్కెచ్ లు. విలాసవంతమైన టిబి హట్ కు వెళ్లి రెండు స్కెచ్ లు గీసాను. 2.30 కి పంచగురి వదిలాం. 5. 30 కి పూనా.

23. బిజినెస్ సరిగాలేనందువల్ల వేసవి ముగిసేవరకు ప్రచురణ ప్రారంభించలేనని లింగయ్య నుండి ఉత్తరం.

26. మామ్ రచన డాట్ ,చిన్నకథల రెండవ సంపుటి చదివాను.

27. ఆంధ్రపత్రిక నుండి ఆశ్చర్యపరుస్తూ 75/ రూ చెక్.

29. మహాబలేశ్వర్ లోయలోని కృష్ణా నది పెన్సిల్ స్కెచ్ ను మెరుగుపరిచాను.– మామ్ చిన్న కథల మూడవ సంపుటి చదివాను.
30. టీఎస్. ఇలియట్ రాసిన ఎల్డర్ స్టేట్స్ మెన్ రెండవ పుస్తకం చదివాను. టైగర్ &లెపర్డ్స్ ఆఫ్రికా గురించిన కథ చదివాను.

**మే**

8. ఒక గంట స్కెచ్ లు గీస్తూ...
10. ఉగాది సంచికలో కథను ప్రశంసిస్తూ  రాసిన ఏ జె ఆర్ కు సమాధానం రాసాను.
15. మహాబలేశ్వర్ దగ్గర పర్వతం మీద సూర్యాస్తమయ కాంతులను కలర్ స్కెచ్ వేసాను.
18. మే 10 న కళాకారుడు మొక్కపాటి కృష్ణ మూర్తి ఏలూరు లో గుండెపోటు తో మరణించిన వార్త –50 ఏళ్ళు అతనికి
19. క్రోనిన్(Cronin ) నవల పై ఆధారపడిన 'వెబ్ ఆఫ్ ఎవిడెన్స్' చూసాను. 20 ఏళ్ళ జైలు జీవితం తరువాత తండ్రి నిర్దోషి అని నిరూపించతంలో సఫలుడైన  కొడుకు కథ. నాయికా అత్యంత అమాయకంగా ,అందం గా ఉంది.
21. మొక్కపాటి కృష్ణమూర్తి పై ఒక వ్యాసం రాసి శంభు ప్రసాద్ కు పంపాను.
24. ఉగాది కథకు వచ్చిన 75/రూ పారితోషికం తీసుకొనటానికి అనుమతి కోరుతూ దరఖాస్తు పెట్టాను. పిజి వుడ్ హౌజ్ ను చదువుతూ ...
27. కె.అండ్రుసన్ ను ,జిమ్ కార్బెట్ ను మళ్ళీ చదివాను.
28. ఆంధ్రపత్రిక దినపత్రిక మొక్కపాటి పై వ్యాసాన్ని ప్రచురించింది. సుబ్బులుకు నేనా వ్యాసం పంపానని తెలియదు. ఎవరో నాపేరున పంపారని కోపానికి వచ్చింది. జిమ్మీకార్టర్ ను చదివాను.

**జూన్**

1. 635/– కె.ఆండ్రుస్  రాసిన 'కాల్ ఆఫ్ ఎ టైగర్' కొన్నాను. 17/8–రూ.
2. 18 రూపాయలకు బాటా షూస్ కొన్నాను.
3. 11 గంటల వరకు స్కెచ్ లు గీస్తూ ..

5. కాల్ ఆఫ్ ఎ టైగర్ చదివాను.
9. ఉదయం 9 గంటలకు సర్ సూన్ హాస్పిటల్ కు –ఊపిరి తిత్తులు,గుండె ,యూరిన్ పరీక్షలు. షుగర్ బాగా ఉంది. మందులు రాశారు.
14. పుట్టిన రోజు. చదువుకుంటూ .. ఆంజనేయులు పుట్టిన రోజు కానుకగా టి. వుడ్స్ రచన కరెంట్ ఇంగ్లిష్ యూసేజ్  12 రూ పెట్టి కొని ఇచ్చాడు.
17. మహా బలేశ్వర్ పర్వతాల సరస్సుల ల్యాండ్ స్కెప్ చిత్రిస్తూ ... కొన్ని స్ట్రోకులతో చిత్రం ఆశ్చర్యకరంగా భలే అద్భుతంగా వచ్చింది. కానీ ఆకాశం పాడయింది. –కరెంట్ ఇంగ్లీష్ యూసేజ్ చదువుతూ ... సాయంత్రం 6 గంటలకు ముగ్గురం కలిసి టాక్సీలో అలాకాలో నేకెడ్ ఎడ్జ్ చూడటానికి వెళ్ళాం. గెరి కోపర్స్ చివరి సినిమా. 11.30 వరకు చెస్ ..
18. నేకెడ్ ఎడ్జ్ సినిమా నిన్న కాదు, ఈ రోజు చూసాం.
24. సుబ్బులుతో నేకెడ్ ఎడ్జ్ సినిమాకి.
25. బెర్ట్రెండ్ రస్సెల్ 90 వ పుట్టిన రోజు సందర్భంగా చేయదలచిన సన్మానానికి జవాబు వచ్చింది.
29. బ్రిటిష్ కౌన్సిల్ కి వెళ్లి బెడ్ సైడ్ మిస్టరీ ,క్లాసిక్స్ రి విజిటెడ్ –పుస్తకాలు – తీసుకున్నాను.

*( కొనసాగింపు వచ్చేనెలలో)*

Post your comments